జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 29 | మార్చి, 2025 | పేజీలు 7

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే మట్టా

## ఇంటిపై కరెంటు తీగల సమస్యలపై వినతి



**సత్తుపల్లి, మార్చి 28, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన చాంబర్లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు సమస్యలపై విన్న వించి, ముఖ్యంగా ఇంటి పైన 11 కెవి వైర్లు ఉన్నాయని, నియోజకవర్గ ప్రజలు ఆమె దృష్టికి తీసుకురాగా, వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి 2.80 కోట్ల రూపాయలు అవసరం ఉన్నదని, దీని ద్వారా నియోజకవర్గంలోని ఇంటిపై ఉన్న కరెంటు వైర్లు మార్చుకునే వెసులుబాటు ఉందని తెలియజేపటంతో సానుకూలంగా స్పందించిన సీఎం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని ఆయనకు విన్నవించారు.



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి

టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించా

జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2 లో

# విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం

విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. –కూసుమంచి, మార్చి 28, (ప్రజా జ్యోతి)

# కేంద్ర మంత్రి కుమారస్వామితో ఎంపీ వద్దిరాజు భేటీ



ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డి.కుమారస్వామితో శుక్రవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర పార్లమెంటులోని మంత్రి ఛాంబర్ లో ఆయన్ను కలిసి ఆదిలాబాద్ వద్ద ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా నెలకొల్పిన ఈ పరిశ్రమ కొన్నేళ్లుగా మూతపడడంతో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు.ఈ విషయమై మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన కార్మిక నాయకులతో కూడిన ఒక ప్రతినిధి బృందం వచ్చే నెల 2వతేదీన ఢిల్లీ వస్తున్నదని,వారు కలిసేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా, మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

6లో






# రేషన్ దొంగలను పట్టుకున్న పోలీసులు

## అభినందించిన ఎసిపి

**కల్లూరు మార్చి 28(ప్రజా జ్యోతి):** చిన్నకోరుకొండి గ్రామంలో మార్చి 16న గుర్తు తెలియని వ్యక్తులు రేషన్ షాపు నుండి 180 బస్తాల రేషన్ బియ్యాన్ని దొంగలించిన వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు.శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపి రఘు తెలిపిన వివరాల ప్రకారం వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ఓర్స్ హనుమంతరావు ఓర్సు కృష్ణ దొర వ్యక్తులు సులభ పద్ధతిలో డబ్బులు సంపాదించాలని లక్ష్యంతో - మిగతా 7లో

# వేమనశతక పద్యాలతో మనో వికాసం సాధ్యమవుతుంది డిఈఓ

**సత్తుపల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** వేమన శతక ద్వాదశ పృచ్ఛక అవధాన కార్యక్రమంలో డీఈవో సోమశేఖర శర్మ విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి గురువులు,తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే అఫ్రియా వంటి మేధావులను సమాజానికి అందించ వచ్చని ఖమ్మం జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ అన్నారు.విశ్వావసు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి పాఠశాల విద్యార్థిని మహమ్మద్ అఫ్రియా బాల అవధానిగా వేమన శతకంపై పన్నెండు మంది పృచ్ఛకులతో ద్వాదశ పృచ్ఛక అవధానం జరిగింది. స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గార్లపాటి,బొల్లేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవధాన కార్యక్రమంలో డిఈఓ శర్మ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ఎనిమిది మంది పృచ్ఛకులు శతకంపై వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించారు అతిధులు సైతం వివిధ అంశాలలో ప్రశ్నించారు .డిఈఓ శర్మ వేమన శతకం లోని అనేక వందల పదాలలో ఒక పదాన్ని చెప్పగా ఆ పదం ఏపద్యంలో ఉందో చెప్పి పూర్తిగా పద్యాన్ని అప్పగించింది.శతక అవధానం అనంతరం కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ వై మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తుపల్లి, పెనుబల్లి మండల విద్యాధికారులు రాజేశ్వరరావు, సత్యనారాయణలు మాట్లాడుతూ పట్టుమని పది పద్యాలు చదవడం రాని నేటి పరిస్థితులలో వంద వేమన పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవడమే గొప్ప అయితే ఏకంగా శతకంపై అవధానం చేసి మహమ్మద్ అఫ్రియా అద్భుతాన్ని సృష్టించిందని అన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతి అఫ్రియా అవధానం తరువాత ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు



వంశీ,పోతురాజు తాము కూడా వేమన శతకంపై అవాధానం చేస్తున్న విషయం డిఈఓ కు తెలుపగా శర్మ వారిని ప్రశ్నించి ప్రతిభకు అభినందనలు తెలిపారు.అఫ్రియా, వంశీ,పోతురాజులకు ట్రస్ట్ తరపున జ్ఞాపికలతో సత్కరించారు. కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు పూర్ణచంద్రరావు మాధవి,గార్లపాటి-బొల్లేపల్లి స్మారక ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, అఫ్రియా తల్లిదండ్రులు ఉస్మాన్,రబియా,సృజన పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు యాకూబ్, ఆషా,లయన్స్ సంస్థల నిర్వాహకులు వాసు, అయ్యదేవర శేషగిరి, మాదిరాజు మాలతి, రామిశెట్టి శ్రీనివాసరావు, దొడ్డా కృష్ణయ్య, ఉపాధ్యాయులు రమణమూర్తి, రజనీదేవి, రమాదేవి, నర్సయ్య, రమణ, కాశీం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి**

**టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించా**

**జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**కూసుమంచి, మార్చి 28, (ప్రజా జ్యోతి) :** విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వారి అమ్మా నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని , సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.మనం రెగ్యులర్ గా చదవడం అలవర్చు కుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు. జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు. పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## గోపాల్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి, మార్చి 28, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చనిపోయిన గోపాల్ రెడ్డి పార్థిక దేహానికి నివాళులర్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, స్థానిక మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, మారోజు భీష్మాచారి, గొల్లపూడి వీరన్న, దామోదర్, సుధీర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## భాగ్యమ్మ మృతికి కూసంపూడి నివాళి



**సత్తుపల్లి, మార్చి 28, (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని శ్రీనివాస థియేటర్ రోడ్డులో గల రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి గోపాలరావు వారి సతీమణి భాగ్యమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. మరణ వార్త తెలుసుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి కల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలియజేసిన వారిలో కొత్తూరు ఉమామహేశ్వరరావు,వనమా వాసు, అంకమరాజు,చాంద్ పాషా, అద్దంకి అనిల్,గంధ్ర రఘు, వల్లభనేని పవన్, వెదుళ్ళ నాగు,రామిశెట్టి కృష్ణ,దాడి రఘులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పురంధర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ముస్లిం, క్రైస్తవ, సిక్, బౌద్ధులు, జైనులు, పార్సికులు వర్గాలకు చెందిన మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీస్ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత మైనారిటీ నిరుద్యోగ యువత https://tgobmms.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 97040-03002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## షాకీర్ సేవలు సమాజానికి ఆదర్శం : డాక్టర్ మట్టా



**సత్తుపల్లి, మార్చి 28, (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని విద్యానగర్ రోడ్ లోగల కమల్ మిత్ర ఆటో కన్సల్టెన్సీ,కమల్ మిత్ర బజాజ్ షోరూం ఆధ్వర్యంలో షేక్ షాకీర్ ముస్లింలకు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. సుమారు 400 మంది ముస్లింలకు తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముస్లింలకు అతి పవిత్రమైన పండుగ రంజాన్ పండుగని,పండుగ రోజున ప్రతి ముస్లిం సోదరీ సోదరీమణులు సంతోషంగా ఉండాలని ఉద్దేశంతోటి కమల్ పాషా కుటుంబం ప్రతి సంవత్సరం తోఫా పంపిణీ చేస్తున్నారని, నేటి సమాజంలో ఇలాంటి వ్యక్తులు అవసరమని,వారి సేవలు కొనియాడదగినవని అన్నారు. సమాజం కోసం వారు చేసే సేవలు వెలకట్టలేనివని ముందు ముందు ఇంకా ఎన్నో సేవలు చేసి వారి వ్యాపార అభివృద్ధిలో ముందుండాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు మట్ట చెన్నారావు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి రఫీ యూనిస్, గంద్ర విజయసారథిరెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, మానుకోట ప్రసాద్ అలవాల కరుణాకర్, దూదిపాళ్ల రాంబాబు, తోట సుజలారాణి, పింగళి సామేలు, కమల్ పాషా బ్రదర్స్ కాంగ్రెస్ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

## ఎంబీఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ పట్టా అందుకున్న ఏపూరి సాయి సుస్మిత

### సుస్మితను అభినందించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ..

**తల్లాడ(వైరా), మార్చి 28 (ప్రజా జ్యోతి న్యూస్) :** దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ అనుబంధ సంస్థ ముంబై జియో యూనివర్సిటీలో ఎంబీఏ డిజిటల్ మార్కెటింగ్, మీడియా కమ్యూనికేషన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తిచేసిన ఏపూరి సాయి సుస్మిత కు ముంబై జియో ఇన్స్టిట్యూట్లో ఎంబీఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ పట్టాను అందుకున్నారు. ముంబై జియో ఇన్స్టిట్యూట్లో జరిగిన కాన్వొకేషన్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్, సేల్స్ ఫోర్స్ సీఈవో అరుంధతి భట్టాచార్య జియో యూనివర్సిటీ ఛాన్స్ లర్ పద్మ విభూషణ్ ఆర్ ఏ మసీల్ కర్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దీపక్ శైలేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ పాలక్ క్షిత్ చేతుల మీదుగా సాయి సుస్మితకు సర్టిఫికెట్ ను అందించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ జియో యూనివర్సిటీలో ఎంబీఏ సర్టిఫికెట్ అందుకున్న సాయి సుస్మితను పలువురు లయన్స్ సభ్యులు అభినందించారు. అభినందించిన వారిలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అబ్బూరి రమేష్ ట్రెజరర్ గోపాల్, లగడపాటి ప్రభాకర్ రావు, చింతోజు నాగేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, మాదినేని సునీత, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ సభ్యులు వీరారెడ్డి కట్ల సురేష్ రంగా సత్యనారాయణ చెరుకూరి శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు నూకల ప్రసాదరావు పి ఆర్ ఓ ఏపూరి రాజారావు, కొమిరిశెట్టి శ్రీధర్ మిట్టపల్లి రమణ ఏడు నూతల బుచ్చి రామారావు , పులి కృష్ణార్జునరావ్ ఉన్నారు.




# ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేసే విధంగా చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి

### జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం

### నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పని చేయడం లేదని అన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం, రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలని అన్నారు. ప్యాక్స్ లో ఉన్న సభ్యులు యాక్టివ్ గా ఉండేలా చూడాలని అన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాల పై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని, వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై స్టడీ చేయాలని అన్నారు. రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కల్గించాలి అనే అంశంపై కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. పశు సంవర్ధక, మత్స్య శాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలని అన్నారు. రెగ్యులర్ గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకొని ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్, జిల్లా కో ఏ ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. శివ ప్రసాద్, జిల్లా పశు సంవర్థక శాఖ ఏ.డి. డాక్టర్ కే. శ్రీరమణి, డిసిసిబి సిఈఓ ఎన్.వి. ఆదిత్య, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన నాయకులు

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కును చిమ్మపూడి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయని దినుండీ మన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు. ఇటీవలే అనారోగ్యానికి గురి అయిన దేశాగని బాబు మనవడు మరియు పెంద్ర నారాయణ భార్య వీరులకు ఆరోగ్య రీత్యా సీఎం సహాయ అనేది చెక్కులను అందించదం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జొనెబోయినా పాపయ్య గారి ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో దిరిశాల వేంకటేశ్వర రావు దీప్లా పూర్ణ గారు మరియూ మారం కరుణాకర్ నర్సిరెడ్డి ఎర్ర కర్ణకర్ అల్లు వెంకట రెడ్డి నాగన్ల పుల్లయ్య గారు రహీంప్యాష సత్యనారాయణ కణతల వెంకన్న శేషి నరేష్ మరియూ ఇంకా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చెరువు మట్టితో చేనుకు పుష్టి




**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** రైతుకు పంటరాబడి ఆదాయం పెంచాలి అనే ఉద్దేశంతో యువ నాయకులు శ్రీ తుమ్మల యుగంధర్ చేపట్టిన కార్యక్రమం చేనుకు సేవ రఘునాథపాలెం మండలం మంచుకొండ - బూడిదంపాడు గ్రామంలోని చెరువులో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా చెరువు పూడిక తీయడం ద్వారా భూగర్భ జలం సాంద్రత పెరుగడం తో పాటు నీటి ఎద్దడి నుండి రక్షించుకొనుట కు మరియు సారవంతమైన చెరువు పూడిక మట్టి తమ పొలాలకు తోలుకోవడానికి రైతు సోదరులకు గొప్ప అవకాశం చెరువు పూడిక మట్టి తోలుకోవడం ద్వార చెరువుల పూడిక మట్టి వల్ల పొలాల్లో వినియోగం వలన వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు దోహద పడును. చెరువు పూడిక మట్టి రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చునని,పూడిక మట్టి వాడకం వలన 50% రసాయనిక ఎరువుల ( యూరియా, డి. ఎ. పి. ) వినియోగాన్ని తగ్గిస్తుందని, పంట దిగిబడి పెరుగుతుందని ఆ మేరకు రైతులకు ఆదాయం పెరుతుంది ఈ కార్యక్రమం చెప్పట్టినారు. చెరువుల పోడికతిత కార్యక్రమం ద్వారా నేటి సామర్థ్యం పెరిగే భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడతాయి. పంట భూముల్లో సేంద్రియ పదార్థం తక్కువగా ఉండటం, వర్షపునీటిని నిలుపుకునే సామర్థ్యం తగ్గుతుండటంతో రైతులకు సరైన దిగుబడులు రావడం లేదు. మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో విపరీతంగా రసాయన ఎరువులు వినియోగించటం వలన భూసారం తగ్గిపోతుంది. అందుకే రైతులు చెరువు మట్టిని విరివిగా వాడుకోవాలసిన అవసరం ఉంది. రైతులు అందరూ యొక్క పద్ధతిని వినియోగించుకోవాల్సిందిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మార్కెట్ చైర్మన్ యంగర్ల హనుమంతరావు, విప్ల నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు. పాల్గొన్నారు

# గ్రామస్తుల ఆలోచన, చొరవతోనే విగ్రహం ఏర్పాటు

### హాజరు కానున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత జక్కంపూడి కిషోర్

**తల్లాడ, మార్చి 28 (ప్రజా జ్యోతి న్యూస్) :** మేము మా నాన్న విగ్రహాన్ని పొలంలో ఏర్పాటు చేయాలనుకున్నాం.. కానీ గ్రామస్తులందరూ మా దగ్గరకు వచ్చి అక్కడ వద్దు ఊరు నడిబొడ్డునే పెట్టాలనే గ్రామస్తుల ఆలోచన, చొరవతోనే విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేత, జక్కంపూడి తనయుడు జక్కంపూడి కిషోర్ అన్నారు. శుక్రవారం ఆ నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తన తండ్రి పేరు ప్రఖ్యాతలు గడించాలని గుర్తు చేశారు. తాను ఎక్కడికి వెళ్లినా తన తండ్రి పేరు చెబితే ఏ పనైనా వెంటనే చేసే వాళ్ళని ఒకింత కన్నీటి పర్వతమయ్యారు. బిల్లుపాడుతో పాటు చుట్టుపక్క గ్రామస్తులందరూ కలిసి భారీ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున ప్రోగ్రాం చేయాలనే ఆలోచనతో ముందుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు హాజరవుతారని, సాయంత్రం 5 జరిగే కార్యక్రమానికి భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు.



అనంతరం జక్కంపూడి చిన్న కుమారుడు రాము మాట్లాడుతూ నాన్న మా కుటుంబ సభ్యులతో కంటే ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తపించేవాడని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందు రంజాన్ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** రంజాన్ మాసం సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిన్న ఇఫ్తార్ విందును జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం చేస్తూ నెల అంతా ఆధ్యాత్మిక చింతనతో గడుపుతారు. ఈ సందర్భంగా వారు ఉపవాస దీక్షలో ఉండి కఠినమైన నియమాలను పాటిస్తారు వీటన్నిటిని వివరిస్తూ త్రివేణి పాఠశాల లో ఈ రోజు రంజాన్ వేడుకలను నిర్వహించడం జరిగింది. త్రివేణి విద్యార్థులు కుల మతలాకు అతీతంగా పాటలు పాడి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ శాంతి సహనం ఇస్లాం మూల సూత్రాలని వాటిని పాటించి సమాజంలో శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షించారు అలాగే పాఠశాలలోని ముస్లిం విద్యార్థులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాలలో అన్ని పండుగలు నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల మత సాంప్రదాయాలపై అవగాహన కల్పిస్తామని




అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సింగరేణి గ్రామపంచాయతీకి వీధి దీపాలు వితరణ

**కారేపల్లి, మార్చి 28,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి గ్రామపంచాయతీకి వీధి దీపాలతో పాటు, విడి పరికరాలను సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరిటోని పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కు శుక్రవారం అందజేశారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడంతో పదివేలు విలువ గల విద్యుత్ బల్బులతో పాటు,వీడి పరికరాలను మేదరి టోని అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని,మౌలిక వసతుల విషయంలో ఎవరికి ఏ ఇబ్బందులు తలెత్తిన తన వంతు ఆర్థిక సాయం అందజేస్తానని టోని అన్నారు. పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తున్న మేదరి టోని కి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలతోపాటు,మండల నాయకులు సహకరిస్తూ చేదోడువాదోడుగా నిలవాలని ఆయన అన్నారు.



# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

### ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో వక్తలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఖమ్మం రూరల్ మండలంలో 31మంది లబ్దిదారులకు రూ. 9,33,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 24మంది లబ్దిదారులకు రూ. 5,91,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం వక్తలు మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శీను, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ , మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు జడల నగేష్ గౌడ్, కర్లపూడి భద్రకాళి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, సుధాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తాటికొండ కిరణ్, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు యాదగిరి, రానేరు మురళి తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఖమ్మంలో టిజిఎన్‌పీడిసియల్, ట్రాన్స్కో జిల్లా స్థాయి విద్యుత్ అధికారుల సమన్వయ సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం టిజిఎన్పిడిసిఎల్, జిల్లా స్థాయి విద్యుత్ అధికారుల సమన్వయ సమావేశం లో విద్యుత్ అధికారి మాట్లాడుతూ ట్రాన్స్కో 220 /132 కెవి సబ్ స్టేషన్ లో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులు రాబోయే ఖరీఫ్, రభీ పంటల సమయంలో విద్యుత్ లోడ్ అంచనాను అనుసరించి ఆయా కేంద్రాలలో , ప్రస్తుతం నడుస్తున్న పనులు, చేపట్టవలసిన నూతన పనులు, వేయవలసిన లైనులు ప్రగతిపై చర్చ జరిగింది, అదేవిధంగా, భవిష్యత్తు డిమాండ్ ను అంచనా వేసి కొత్తగా చేపట్టవలసిన సబ్ స్టేషన్ల ప్రతిపాదనలు గురించి విస్తృత చర్చ జరిగింది. సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్స్, బి.శ్రీనివాస్, జి .మహేందర్, ఇనుగుర్తి శ్రీనివాసాచారి రెండు జిల్లాలకు సంబంధించిన డివిజనల్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత ఎస్సీ నిరుద్యోగ యువత https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు పూరించిన దరఖాస్తు ఫారంను డౌన్లోడ్ చేసుకుని హార్డ్ కాపీని అవసరమైన పత్రాలను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల ప్రజా పాలన సేవా కేంద్రంలో, పట్టణ ప్రాంతాలలోని అభ్యర్థులు మున్సిపల్ కమీషనర్ /జోనల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రధాన కూడలిలో చలివేంద్రాల ఏర్పాటు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో, వేడిమి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రజలకు చల్లటి నీరు అందుబాటులో ఉండేలా ప్రధాన కూడళ్ల వద్ద, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో, మార్కెట్ దగ్గర, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నాము. ఈ చర్య ద్వారా ప్రజలు వేసవి వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు సహాయపడనుంది.



## పన్ను చెల్లింపులతో వ్యత్యాసములు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిఎస్టి అమలు లోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో పన్ను చెల్లింపు దారులు ఎదుర్కొన్న వివిధ సాంకేతిక సమస్యల వలన పన్ను చెల్లింపులలో వ్యత్యాసములు ఏర్పడినవి. వీటిపై జీఎస్టీ అధికారులు పన్ను మదింపు చేసి పన్ను, జరిమానా మరియు వడ్డీ చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. అయితే, సదరు పన్ను చెల్లింపు దారుల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణించి ప్రభుత్వం అట్టి పన్ను ను చెల్లించినచో జరిమానా మరియు వడ్డీలను మాఫీ చేయుటకు ఒక పథకం ప్రవేశపెట్టినది. దీని ప్రకారం, 2017-18, 2018 -19 మరియు 2019 20 సంవత్సరాలకు గాను మదింపు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లించినచో దానిపై వేసిన జరిమానా (పెనాల్టీ) వడ్డీలు మాఫీ చేయబడతాయి. అప్పీలేట్ అథారిటీ లేదా కోర్ట్ లో ఛాలెంజ్ చేసిన మదింపు ఉత్తర్వులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అయితే, సదరు మదింపు చేసిన పన్ను ఈ నెల 31 వ తేదీ లోపు చెల్లించిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంను వినియోగించుకో దలచిన పన్ను చెల్లింపు దారులు 31 మార్చ్ 2025 లోగా పన్ను చెల్లించి, 30 జూన్ 2025 లోగా జీఎస్టీ పోర్టల్ ద్వారా సదరు దరఖాస్తు ను సమర్పించవలసి ఉంటుంది. కావున, అధిక సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, గడువు ముగియడానికి యింకా రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న కారణంగా ఆసక్తి గల పన్ను చెల్లింపుదారులు దరఖాస్తు తో నిమిత్తం లేకుండా గడువు లోగా పన్ను చెల్లించవలసినదిగా సెంట్రల్ జీఎస్టీ, కస్టమ్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ శ్రీ సందీప్ ప్రకాష్, స్టేట్ జిఎస్టి కమీషనర్ హరిత తెలిపారు. గడువులోగా పన్ను చెల్లించుటలో గాని, ఆ తర్వాత దరఖాస్తు చేయడంలో గాని ఎటువంటి సమస్యలు వచ్చినా లేదా మరిన్ని వివరములు తెలుసుకొనదలచినా తమ పరిధి లోని జిఎస్టి అధికారులను సంప్రదించ వలసినదిగా కోరుతున్నారు.

## ఆస్తి పన్ను బకాయిలపై 90% వడ్డీ తగ్గింపు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం కల్పించిన వన్ టైం సెటిల్‌మెంట్ ద్వారా ఆస్తి పన్ను బకాయిలపై 90% వడ్డీ రాయితీ పొందేందుకు ఇంకా మూడు రోజుల మాత్రమే గడువు ఉంది. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధి లోని బకాయిదారులు ఈ అవకాశాన్ని ఉపయో గించుకొని తమ ఇంటి పన్ను చెల్లించి, వడ్డీపై 90% తగ్గింపు పొందాలని కోరుతున్నాము. ప్రతి డివిజన్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఖమ్మం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక బిల్ కలెక్షన్ కౌంటర్ అందుబాటులో ఉంటుంది. ఉదయం 9:00 ఉదయం నుండి రాత్రి 8:00 వరకు మా సిబ్బంది సేవలు అందిస్తారు. ఎస్ ఎం ఎస్ ద్వారా బకాయిదారులకు సమాచారం అందించబడుతుంది.

**డిజిటల్ చెల్లింపు సదుపాయం :** ఆఫీసుకు రావలసిన అవసరం లేకుండా, ఫోనెపే, గూగుల్ పే, పేటీఎం ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా పన్ను చెల్లించుకునే అవకాశం ఉంది.

**ఓ టి ఎస్ స్కీమ్‌కి అర్హులు :** ఈ సదవకాశాన్ని 15,376 మంది బకాయిదారులు వినియోగించుకోవచ్చు. మార్చి 31 తర్వాత పూర్తి వడ్డీతోనే చెల్లించాల్సి ఉంటుంది, కనుక పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ ఇంటి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరు.



# మూడు రోజులపాటు మహా అన్న ప్రసాద వితరణ

### వ్యవస్థాపక ధర్మకర్త పరస పట్టాభి రామారావు



కారేపల్లి, మార్చి 28, (ప్రజా జ్యోతి) : సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయపల్లిలో వేంచేసి ఉన్న కోటమైసమ్మ అమ్మవారి దేవస్థానంలో పవిత్ర బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మ వార్ల కృపకు పాత్రులు కాగలరని పరస ట్రస్ట్ చైర్మన్ (వ్యవస్థాపక ధర్మకర్త) పర్స పట్టాభి రామారావు అన్నారు. శుక్రవారం ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ అమ్మవారి దేవాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 31 వ తారీకు సోమవారం నుండి ఏప్రిల్ 2వ తారీఖు బుధవారం వరకు ఖమ్మం జిల్లా, సింగరేణి మం, ఉసిరికాయలపల్లి గ్రామంలో అనాదిగా కోట మైసమ్మ అమ్మవారి ఆలయములో వార్షికముగా నిర్వహించే పవిత్ర బ్రహ్మోత్సవములు నిర్వహించుటకు అమ్మవారి ఆజ్ఞగా నిశ్చయించనైనదని అన్నారు. దేవస్థానంవారు నిర్వహించే ఈ ఉత్సవములో భక్తులు యావన్మందీ ప్రతిరోజు ప్రతీ కార్యక్రమములో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీక రించి ధన, ద్రవ్య, వస్తు, శక్తి రూపేణ సంపూర్ణ సహకారమునందించి అమ్మవారి కృపను పొంది తరించగలరని కోరారు. అలాగే మూడు రోజుల పాటు నిర్వహించే ఈ అమ్మవారి ఉత్సవంలో మార్గదర్శిని విద్యాసంస్థలు, శ్రీ కాకతీయ స్కూల్స్ ఇల్లందు, సింగరేణి మర్చంట్ అసోసియేషన్ ఇల్లందు వారిచే మహా అన్నప్రసాధ వితరణ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన పేర్కొన్నారు.

# గిరిజన యువతకి న్యాయం చేయాలని కలెక్టరేట్ ఎదుట మహిళల నిరసన



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రేమ, పెళ్లి, పేరుతో మాయమాటలు లిచెబుతూ శారీరికంగా వాడుకొని, వివాహానికి తిరస్కరించి, మోసానికి పాల్పడిన నిఖిల్‌తో పాటు అతని తల్లిదండ్రులు, సోదరీ ఆమె భర్తను వెంటనే అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వీరమాత సావిత్రిబాయి పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహిళలు నిరసన ప్రకటించారు. అనంతరం కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ( రెవెన్యూ ) కు బాధితురాలి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి , జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ ,కార్యదర్శి స్పందన మాట్లాడుతూ సత్తుపల్లి లో మైనా గిరిజన బాలికను నిఖిల్ అనే యువకుడు ప్రలోభాపర్చి , శారీరికంగా లొంగ తీసుకున్న విషయం ను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అతని తండ్రి భూక్య శంకర్ లాల్ భార్య సుజాతల దృష్టికి తీసుకెళ్లగా ఎంగేజ్మెంట్ చేశారని , ఆ తర్వాత రకరకాల కారణాలు చెబుతూ కాలయాపన చేసి , చివరికి వివాహానికి నిరాకరించారని తెలిపారు. నిందితులు , పోలీసులు కుమ్మక్కై, కేసు తీవ్రతను తగ్గించే విధంగా ఎఫ్.ఐ.ర్ ను రూపొందించారని ఆరోపించారు. దీని వెనుక సత్తుపల్లి ఎమ్మెల్యే భర్త హస్తముందని అందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు. అనేక కేసులు రాజకీయ నాయకుల జోక్యం ,పోలీసుల కుమ్మక్కు కారణంగా నీరు కారీ పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక ఎస్సీ ఎస్టీ కేసులలో న్యాయం జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి, బాధితులకు న్యాయం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల పువ్వాడ ఉదయ నగర్ లో సంగ పంగా అలియాస్ పందుల లక్ష్మి ను అక్కడ మాజీ సర్పంచ్ సోదరుడు నరసింహారావు చేసిన మోసంపై కూడా ఫిర్యాదు చేశామని , ఆ కేసు లో కూడా ఇప్పటివరకు బాధితురాలు లక్ష్మికి న్యాయం జరగలేదని విమర్శించారు. ఖమ్మంలోని మహిళా కళాశాల లో ఒక ఉద్యోగిని పట్ల అక్కడ ఉద్యోగి చేసిన దారుణంపై సైతం ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. వీటన్నిటిపై తమ సంఘం ఆధ్వర్యంలో దశాల వారి ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అధికార ప్రతినిధి త్రివేణి , జిల్లా గౌరవ సలహాదారులు లక్ష్మి , ప్రమీల, ఝాన్సీ, లలిత ,శ్రీదేవి, సంధ్య, సుభద్ర, లక్ష్మీబాయి, నాగేంద్ర ,విజయలక్ష్మి, రమణి, జ్యోతి, సుజాత, శ్వేత, సృజన, కవిత పాల్గొన్నారు.

## రుణాల రెన్యూవల్ తో 3శాతం వడ్డీ రాయితీ



**కారేపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి :** కారేపల్లి సోసైటీలో రైతుసేవలను విస్తరించటం జరుగుతుందని సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సంఘు కార్యాలయంలో మహాజన సభ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం మండలంలో 41 గ్రామపంచాయతీల పరిధిలోని 6677 మంది సభ్యులతో విస్తరించి ఉందన్నారు. సంఘంలో 3301 రైతులకు రూ. 19.45 కోట్లు రుణాలు అందించామన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని దాని ద్వారా 3 శాతం కేంద్రప్రభుత్వం రాయితీ వస్తుందన్నారు. సకాలంలో రెన్యూవల్ చేయించుకోని వారికి వడ్డీ రాయితీ రాక పోగా 13శాతం వడ్డీతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సంఘంలో 3792 మందికి రూ.19.46 లక్షల రుణమాపీకి ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపితే కేవలం 1459 మందికి మాత్రమే రూ.5.50 కోట్లు 38 శాతం మందికి మాత్రమే మాఫీ జరిగిందని తెలిపారు. గతేడాది సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల ద్వారా రూ.39.25 లక్షలు లాభం ఆర్జించిదన్నారు. సంఘం పరిపాలన భవనంకు అదనపు గదులు, సంఘం ఆవరణంలో డీసీసీబీ బ్రాంచికి నూతన భవన నిర్మాణంకు మహాజన సభ తీర్మానించింది. ఈకార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ సూపర్‌వైజర్ కొంగర వేణు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, ఎల్లంకి పాప, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంత వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**కారేపల్లి, మార్చి28, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని సంత ఆవరణలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ఆలయ ఆవరణలో చేపట్టారు. భద్రాచలం డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషయ్య సిబ్బందితో కలిసి హుండీ లెక్కించారు. ఆలయంలో శాశ్వతంగా ఏర్పాటుచేసిన ఒక హుండి తోపాటు ఇటీవల జరిగిన కార్యక్రమాలు నేపద్యంలో ఏర్పాటు చేసిన రెండు తాత్కాలిక హుండీలను లెక్కించగా రూ 3,134 లు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గత సంవత్సరం జూన్ 19 వ తారీకు ఆలయంలో ఏర్పాటు చేసిన శాశ్వత హుండీ లెక్కించామని సంవత్సరం తర్వాత మరల లెక్కించడం జరిగిందన్నారు. గత ఏడాది ఆదాయం 13,649 రూపాయలు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మూడు మోహన్, గోపాల్ రావు, రంగయ్య, ఆలయ అర్చకులు సతీష్, గ్రామస్తులు పిల్లి వెంకటేశ్వర్లు, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలి**

**6 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న 6 మంది సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి నెలలో జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కొణిజెర్ల ఎం.పి.హెచ్.ఎస్. వద్ద ఫార్మాసిస్టుగా పని చేస్తున్న ఎం. మల్లిఖార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ డిఎంయూ కార్యాలయంలో డిప్యూటి ఐఓఎస్ గా పని చేస్తున్న డి. బాలాజి, ఈఈ ఆర్ అండ్ బీగా పని చేస్తున్న ఎం. బాల హేమలత, తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ గా పని చేస్తున్న పి. రామకృష్ణ, డిఆర్డిఏలో ఈఓ డ్వాక్రాగా పని చేస్తున్న ఎన్. సత్యవతి, ఖమ్మం ఎస్సీ బాలికల హాస్టల్లో కుక్ గా పని చేస్తున్న సిహెచ్. రాధ పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేడు పదవి విరమణ పొందుతున్న ఆరు మంది సిబ్బందిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులతో గత 8 నెలలుగా దగ్గర ఉండి పని చేసే అవకాశం తనకు లభించిందని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అధికారులు కాలానుగుణంగా మార్పు చెందాలని అన్నారు. ఒకప్పుడు అధికారులకు మాత్రమే తెలిసిన ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలు, పరిజ్ఞానం నేడు అందరికి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. హిందువులు సైతం రంజాన్ వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి, మెలిసి ఉంటారని, భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవించాలని అన్నారు. నూతన షాదీఖానా మత పెద్దల అభీష్టానం మేరకే నిర్మిస్తామని అన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు ఖర్జూర పండును స్వయంగా తినిపించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ముస్లిం మత పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సైదులు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన టీపీటీఎఫ్ బాధ్యులు



**కూసుమంచి, మార్చి 28, (ప్రజా జ్యోతి) :** టీపీటీఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి టీ. వెంగళ్ రావు తండ్రి సైదులు నాయక్ దశదినకర్మ సందర్భం గా వారి కూసుమంచి మండలం పరిధిలోని స్వగ్రామం తుమ్మలతండాకు టీపీటీఎఫ్ బాధ్యులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి సానుభూతిని తెలియజేశారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ వెంగళరావు ఎక్కడో మారుమూల గిరిజన తండాలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈరోజు ఇంత ఉన్నత పదవీలోకి రావటం గొప్ప విషయం అని అన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం విద్యాకమిషన్ ద్వారా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేదవారికి విద్యను దూరం చేయాలని ప్రయత్నం చేయడము చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే ప్రభుత్వం తన ఆలోచనలను విరమించి ప్రతి గిరిజన తండలో,ప్రతి గూడెంలో ప్రతి ఊరిలో ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలని వాటికీ కావలసిన మౌలిక వనరులు సమకూర్చి ప్రతి పేద పిల్లలవాడికి నాణ్యమైన విద్యను వారి స్వగ్రామాలలోనే అందించేలా ప్రభుత్వం ముందుకు పోవాలని లేనియెడల టీపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్రకార్యదర్శి ఎస్.విజయ్ మాట్లాడుతు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనె విదుదల చేయాలని,రిటైర్మెంట్ అయినా ఉద్యోగాల ఆర్థిక పరమయిన బిల్లులు వెంటనే విడిదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజి ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి,జిల్లా అద్యక్షులు ఎ వి నాగేశ్వరరావు , రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కమిటీబాధ్యులు, వివిధ మండలశాఖ బాధ్యులు పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమాన్ని టీపీటీఎఫ్ కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి జె.భద్రు, తదితరులు పాల్గొన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి ను కలిసిన కూసుమంచి జర్నలిస్టులు



**కూసుమంచి, మార్చి 28, (ప్రజా జ్యోతి) :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబురి దయాకర్ రెడ్డి ను కూసుమంచి పలువురు జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. పెండ్ర అంజయ్య నేతృత్వంలో పలువురు జర్నలిస్టులు మంత్రి క్యాంపు కార్యాలయంలో తుంబూరి దయాకర్ రెడ్డిను కలిసి శాలువాకప్పి సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ లు ఉన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ విభాగం పోస్టులకు దరఖాస్తులు ఏప్రిల్ 4 లోగా సమర్పించాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి భాయ్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఖమ్మం జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో తాత్కాలిక అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పోస్టులు భర్తీ చేయుటకు అర్హత గల 18 నుండి 44 సంవత్సరాల లోపు వయస్సు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సపోర్ట్ ఇంజనీర్స్ (3) పోస్ట్ ల భర్తీకి జోన్-4 కు చెందిన బీ.టెక్ (సీఎస్సీ, ఐటీ, ఈసీఈ / ఎంసీఏ) పూర్తి చేసి, 4 సంవత్సరాల అనుభవం కలిగిన బీసీ -ఎ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, అలాగే సైకియాట్రిస్ట్ పోస్ట్ (1) భర్తీ చేయుటకు ఎం.డి. (సైకియాట్రీ) లేదా సమానమైన సైకియాట్రీ డిగ్రీ కలిగి ఉండి, 2 సంవత్సరాల అనుభవం కలిగిన మల్టీ జోన్-1 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్ లో సబ్మిట్ చేసి, ఆఫ్ లైన్ దరఖాస్తు పూర్తి వివరాలతో నింపి, అప్లికేషను ఫారంతో పాటుగా జిరాక్స్ సర్టిఫికెట్స్ అన్ని జతపరచి కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏప్రిల్ 4 లోగా సమర్పించాలని, పూర్తి వివరాలకు https://khammam.telangana.gov.in సందర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## పూలే అంబేద్కర్ జయంతుల పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 12 ,14న రాష్ట్ర వ్యాప్తంగా మహాపురుషుల పూలే అంబేద్కర్ జయం తులను జయప్రదం చేయండి ,పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ,తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ పోస్టర్ ఆవిష్కరించినారు , వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు జిల్లాలలో మహాపురుషుల జయంతులను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాం కాబట్టి కలెక్టర్ ఈ పోస్టర్లను ఆవిష్కరించినారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామాన మహాపురుషుల జయంతులను నిర్వహించాలని కోరినారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ,మరియు సోషల్ వెల్ఫేర్ డిడి కాస్తాల సత్యనారాయణ ,లతో కలిసి పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దామళ్ల సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దొంగలను పట్టుకున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కొంటూ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారు.ఈ క్రమంలో మార్చి 16న చిన్న కోరుకొండ గ్రామంలో చౌక దుకాణం నందు రేషన్ బియ్యాన్ని భద్రపరచడాన్ని గమనించి రాత్రికి రాత్రే 180 బస్తాలు బియ్యాన్ని దొంగలించారు. దాసాపురం గ్రామానికి చెందిన ఉదయ్ చందు గరిడేపల్లి జగదీష్ లను కూలికి మాట్లాడుకుని జగదీష్ వ్యాన్ తో పాటు ఇంకొక వాహనం అశోక్ లేలాండ్ వ్యాన్ ద్వారా తరలించారు.గతంలో తమకు అక్రమ బియ్యాలకు మద్దతుగా ఉన్న ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన కూరాకుల మురళి ఇంటి వద్ద 110 బస్తాలను గంపలగూడెం మండలం వినగడప గ్రామ శివారులో కోళ్ల ఫారం యజమాని కాంత రెడ్డికి 30 కింటాలను రూ. 50 వేల రూపాయలకు అమ్మారు వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నర్సింహారావు అనే వ్యాపారికి 35 క్వింటాళ్ల బియ్యాన్ని రూ. 60 వేలకు కమ్మినట్లు ఒప్పుకున్నారు.ఈ విషయాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ ముత్తు లింగయ్య ఎస్సై డి హరిత పోలీసు సిబ్బంది మార్చి 28న నెమలి గ్రామంలోని కూరాకుల మురళి ఇంటి వద్ద ఉన్న బియ్యాన్ని స్వాధీన పరచుకోవడం జరిగింది. అక్కడే ఉన్న ఓర్సు హనుమంతు గరిడేపల్లి జగదీష్ సాయి నల్లబోతుల ఉదయ్ కూరాకుల మురళిలను అరెస్టు చేయడం జరిగింది.వారు వ్యసనాలకు ఖర్చుపెట్టి పోగా మిగిలిన 30 వేల రూపాయలు 35 క్వింటాల రేషన్ బియ్యం ఒక అశోక లేలాండ్ వాహనం 110 కాళీ గోనెసంచులను జప్తు చేయడం జరిగింది.పరారీలో ఉన్న ఓర్సు దొర చందు,కాంతరెడ్డి నరసింహారావు కోసం ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రేషన్ బియ్యం దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ ముత్తు లింగయ్య,ఎస్సై హరిత పోలీసు సిబ్బంది ని ఏసీబీ రఘు అభినందించి రివార్డులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటై నేరాలు చేసే వారిని ఉపేక్షించేది లేదని గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**తిరుమలాయపాలెం, మార్చి 28, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ డిప్యూటీ తహసిల్దార్ కి సిపిఎం వినతి. తిరుమలాయపాలెం మండలంలో విస్తారంగా సాగు చేసిన మొక్కజొన్న పంట చేతికొచ్చిన సమయంలో పండిన పంటను అమ్ముకోవడానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండలంలో విస్తారంగా సాగు చేసిన మొక్కజొన్న పంటను రైతాంగం అమ్ముకోటానికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులని ఆదుకోవాలని కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరావు, దాసరి మహేందర్, కొమ్ము నాగేశ్వరరావు, నిరసన వెంకటేష్, ఎస్ రాము, సుధాకర్, గురవయ్య, బద్రి నాయక్, మంగ నాయక్ పాల్గొన్నారు.

## టేకులపల్లి లో చలివేంద్రం ప్రారంభం




**పెనుబల్లి, మార్చి 28, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో శుక్రవారం యువశక్తి ఫౌండర్ తోట సుబ్రమణ్యం ఐ.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతుడు యూత్ సేవా సంస్థ వారిచే టేకులపల్లి మెయిన్ సెంటర్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రం పాఠశాల మరియు కళాశాల, గ్రామ చౌరస్తాకు సమీపంలో ఏర్పాటు చేయడం వలన అటు పాదచారులకు ఇటు పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు బాటసారులు, గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని శ్రీమంతుడు యూత్ సేవా సంస్థ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం నరసింహరావు, దండే ఏడుకొండలు, దుంప ప్రసాద్, ఓరుగంటి శ్రీను, గోళ్ళ గోపి, నిలపాల చందు, కోట సుధాకర్, బాజీనేని నాగరాజు, కంప రాధా, ఎంఆర్ పీఎస్ చిరంజీవి గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం ఎధులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ మసీదు నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ను నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు.అలాగే వారికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పీ.చారి,కళ్లెం.శేష్ రెడ్డి,సురేష్ రెడ్డి,సంగయ్య, ముస్లిం మైనారిటీ సభ్యులు మౌలి సాబ్ ఆరిఫ్ ఖాన్, మన్సూర్ అలీ, హుస్సేన్, అబ్బుదు, ఖాదర్, ఇమామ్, ఖాజా మియా తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్





## విందులో దయాకర్ రెడ్డి, తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్ఐ నాగరాజు 500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు

**కూసుమంచి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో కూసుమంచి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్ఐ నాగరాజు తో కలిసి హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో మండలంలోని సుమారు 500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతు ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు తెలిపారు. కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముస్లిం మత పెద్దలను ఆయన కోరారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.అహ్మద్ అలీ, ఎండీ హాఫీజుద్దిన్, మత పెద్దలు పాల్గొనగా, జొన్నలగడ్డ రవికుమార్, జూకురి గోపాల్ రావు, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, మంకెన వాసు, రమేష్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, బారీ వీరభద్రం, వడ్తియా సెట్రామ్ నాయక్, జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, తదితరులు హాజరైయ్యారు.



